రేపు గ్రూప్-1 పరీక్ష

- 21 పరీక్షా కేంద్రాల్లో పరీక్ష
- ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతి నిరాకరణ
- పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు..
- సిద్దిపేట పోలీస్ కమీషనర్ బి.అనురాధ

మాట్లాడుతున్న సీపీ అనురాధ

సిద్దిపేట అర్బన్, జూన్ 7 : ఆదివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని 21 పరీక్షా కేంద్రాల్లో జరిగే గ్రూప్-1 పరీక్షకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పరీక్ష జరగనున్నది. మొత్తం 21 పరీక్షా కేంద్రాల్లో 8,223 మంది అభ్యర్థులు గ్రూప్-1 పరీక్ష రాయనున్నారు. ఉదయం 10 గంటల తరువాత పరీక్షా కేంద్రం గేట్లు మూసివేయడబడుతాయని.. నిమిషం ఆలస్యమైనా అభ్యర్థులను అనుమతించరన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయనున్నట్లు సిద్దిపేట పోలీస్ కమిషనర్ బి.అనురాధ తెలిపారు.

జిల్లా కేంద్రంలో 21 పరీక్షా కేంద్రాల ఏర్పాటు

సిద్దిపేట జిల్లా కేంద్రంలో గ్రూప్-1 పరీక్ష కోసం 21 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇందులో ఇందూర్ ఇంజినీరింగ్ కళాశాల లోని బ్లాక్ ఏ, సీ, డీ, ఈ, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని సెంటర్-ఏ, బీ, సీ, ఓయూ పీజీ కాలేజీ, ప్రతిభా డిగ్రీ, పీజీ కళాశాల, వికాస్ హైస్కూల్, శ్రీవాణి హైస్కూల్, ప్రతిభ జూనియర్ కళాశాల, న్యూ జనరేషన్ కళాశాల, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, శ్రీవైతన్య స్కూల్ రంగధాంపల్లి, టీఎస్‌డబ్ల్యూఆర్‌ఎస్ బాలికల జూనియర్ కళాశాల మిట్టపల్లి, సురభి మెడికల్ కళాశాల మిట్టపల్లి, ఆంబిటస్ పాఠశాల, బ్రిలియంట్ మైండ్స్ అండ్ రిసోర్స్ కళాశాల, జడ్పీహెచ్ఎస్ ఇందిరానగర్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉన్నాయి. పరీక్ష కోసం ఇద్దరు అడిషనల్ డీసీపీలు, నలుగురు ఏసీపీలు, 14 మంది సీఐలు, 21 మంది ఎస్సైలు 257 మంది ఏఎస్సైలు, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు, మహిళా కానిస్టేబుళ్లు, హోంగార్డులు కలిపి మొత్తం 298 మంది పోలీస్ అధికారులు, సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయనున్నారని తెలిపారు. పరీక్షా కేంద్రంలోని బ్యాగులు, సెల్ ఫోన్లు, స్మార్ట్ ఫోన్లు, వాచ్‌లు, కాలిక్యులేర్లు తదితర ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించరని తెలిపారు. అభ్యర్థులు పరీక్షా సమయానికి 2 గంటల ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని.. మానసికంగా ఎటువంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు.

గ్రూప్-1 ప్రిలిమ్స్‌ను పకడ్బందీగా నిర్వహించాలి

మాట్లాడుతున్న కలెక్టర్ మను చౌదరి. పాల్గొన్న అధికారులు

కలెక్టర్ ఎం.మను చౌదరి

సిద్దిపేట అర్బన్, జూన్ 7 : గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహణలో ఎలాంటి అవకతవకలు జరగకుండా పకడ్బందీగా విధులు నిర్వహించాలని కలెక్టర్ మను చౌదరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ ఆధ్వర్యంలో గ్రూప్-1 పరీక్ష నిర్వహణపై రూట్ అధికారులు, డిపార్ట్‌మెంట్ అధికారులు, ఐడెంటిఫికేషన్ అధికారులను శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ టీజీపీఎస్‌సీ గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష ఆదివారం ఉన్నందున శనివారం ఉదయంలోగా 21 పరీక్షా కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. డిపార్ట్‌మెంట్ అధికారులు అన్ని పరీక్షా కేంద్రాలను సందర్శించి పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు, రక్షణ ఏర్పాట్లు, విద్యుత్, మరుగు దొడ్లు, ఫర్నిచర్, తాగునీరు తదితర ఏర్పాట్లను పరిశీలించి చీఫ్ సూపరిండెంటెండ్‌కు తగు సూచనలు ఇవ్వాలన్నారు. పరీక్ష జరిగే రోజు ఉదయం 5.30 గంటలకే పరీక్ష మెటీరియల్ ఉన్న స్ట్రాంగ్ రూమ్‌కు వెళ్లి పరీక్ష సామగ్రిని ఫైలట్, ఎస్కార్ట్ వాహనాలతో గట్టి పోలీస్ బందోబస్తుతో పరీక్ష కేంద్రాల్లో చీఫ్ సూపరిండెంటెండ్లకు అందించాలన్నారు. జిల్లాలో మొత్తం 8,223 మంది అభ్యర్థులు పరీక్ష రాయనుండగా వారిలో 13 మంది అంధ దివ్యాంగ అభ్యర్థులు ఉన్నారని వారికి ఇంటర్మీడియట్ వరకు మాత్రమే చదివిన వారిని సహాయకులుగా నియమించి పరీక్ష రాయాలన్నారు. పరీక్ష సమయం పూర్తయ్యేలోగా పరీక్షా కేంద్రం నుంచి ఎవరూ బయటకు వెళ్లడానికి వీలు లేదని.. పరీక్ష హాల్‌లోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించరాదన్నారు.

జస్టిస్ చంద్రఘోష్‌ను కలిసిన కలెక్టర్

జస్టిస్ చంద్రఘోష్‌కు స్వాగతం పలుకుతున్న కలెక్టర్ మను చౌదరి

సిద్దిపేట అర్బన్, జూన్ 7 : కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంపై జ్యుడీషియరీ ఎంక్వయిరీ చేయడంలో భాగంగా జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి జిల్లాలకు వెళుతూ సిద్దిపేట పట్టణ శివారులోని హరిత హోటల్‌లో ఆగిన రిటైర్డ్ సుప్రీం కోర్ట్ జడ్జి జస్టిస్ పినాక చంద్రఘోష్‌ను కలెక్టర్ మను చౌదరి మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టర్ వెంట ఇరిగేషన్ ఈఎన్‌సీ హరిరాం ఉన్నారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో జిల్లాకు ఏడు పతకాలు

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పతకాలు సాధించిన క్రీడాకారులు

సిద్దిపేట, జూన్ 7 :ఈనెల 6 7 తేదీల్లో హనుమకొండలో జరిగిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో జిల్లా చెందిన క్రీడాకారులు ఏడు పతకాలు సాధించారని జిల్లా అథ్లెటిక్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు గ్యాదరి పరమేశ్వర్, వెంకట్‌స్వామి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏడు పతకాలలో రెండు బంగారు, ఒక వెండి, మూడు కాంస్య పతకాలు సాధించినట్లు తెలిపారు. మహిళల విభాగంలో మహాత్మా జ్యోతిబా పూలే డిగ్రీ కాలేజీకి చెందిన క్రీడాకారిణి ఇంద్రాణి హై జంప్‌లో బంగారు పతకం, పురుషుల విభాగంలో సిద్దిపేటకు చెందిన అసోసియేషన్ క్రీడాకారుడు శ్రీకాంత్ జావలిన్ త్రో లో బంగారు పతకం, డెకాథ్లాన్‌లో రాఘవపూర్ క్రీడాకారిణి గ్యార లీలా ఆనంద్ వెండి పతకం, సిద్దిపేట అసోసియేషన్ క్రీడాకారుడు సంతోష్ కాంస్య పతకాన్ని సాధించారన్నారు. అండర్-10 బాలుర విభాగంలో 150 మీటర్ల పరుగు పందెంలో అసోసియేషన్ క్రీడాకారుడు గాడి చర్ల జీతేష్ కాంస్య పతకం, పురుషుల 20 కిలోమీటర్ల నడక పోటీలో కోహెడకు చెందిన గణేశ్ కాంస్య పతకం, వెయ్యి మీటర్ల పరుగు పందెంలో అసోసియేషన్ క్రీడాకారుడు అభిషేక్ వెండి పతకం సాధించారన్నారు. క్రీడాకారులను స్పోర్ట్స్ క్లబ్ కన్వీనర్ సాయిరాం, ఎస్ జిఎఫ్ జిల్లా సెక్రెటరీ పన్యాల రామేశ్వర్ రెడ్డి, అయా క్రీడా సంఘాల ప్రతినిధులు బండారుపల్లి శ్రీనివాసులు, ఉప్పలయ్య, కామిరెడ్డి రవీందర్ రెడ్డి, టీజీ పేటా జిల్లా అధ్యక్షుడు ఎర్వా అశోక్, జిల్లా ప్రైవేట్ వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు కనకరెడ్డి క్రీడాకారులను అభినందించారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

హుస్నాబాద్ మున్సిఫ్‌కోర్టు జడ్జి శివరంజని

కోర్టు ఆవరణలో మొక్కలు నాటి నీళ్లు పోస్తున్న జడ్జి శివరంజని

హుస్నాబాద్, జూన్ 7: పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించాలని, వీలైనన్ని మొక్కలు నాటి అవి ఆరోగ్యంగా పెరిగేలా పరిరక్షించాలని మున్సిఫ్‌కోర్టు జడ్జి శివరంజని అన్నారు. శుక్రవారం హుస్నాబాద్ మున్సిఫ్‌కోర్టులో జడ్జితో పాటు కోర్టు సిబ్బంది, న్యాయవాదులు కలిసి మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో జడ్జి మాట్లాడుతూ భూమిపై జీవరాసులు మనుగడ సాధించాలంటే పర్యావరణం సమతుల్యంగా ఉండాలని, వృక్షాలపైనే జీవరాసులు ఆధారపడి ఉన్నాయన్నారు. భవిష్యత్ తరాల సంపూర్ణ ఆరోగ్యం కోసం ఇప్పుడు మొక్కలు నాటాల్సిన అవసరం ఉందన్నారు. ఇండ్లు, ప్రభుత్వ కార్యాలయాలు, ఇతర ఖాళీ ప్రదేశాల్లో విధిగా మొక్కలు నాటి పెంచాలన్నారు. ఒక చెట్టును నరికేస్తే పది మొక్కలను నాటాలనే లక్ష్యంతో ముందుకు పోవాలన్నారు. శనివారం జరగబోయే మెగా లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. చిన్న చిన్న కేసులను లోక్ అదాలత్‌లో పరిష్కరించుకునే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో ఏజీపీ కన్నోజు రామకృష్ణ, బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు మురళీమోహన్, చిత్తారి హనుమయ్య, ఉప్పరపెల్లి సంపత్, ధీకొండ ప్రవీణ్‌కుమార్, శ్రీదేవి, కోర్టు అధికారులు పాల్గొన్నారు.

ముగిసిన ఉచిత యోగా శిక్షణ శిబిరం

సర్టిఫికెట్లను చూపిస్తున్న యోగా శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులు

కొమురవెల్లి/ చేర్యాల, జూన్ 7 : ఆరోగ్యం ఎక్కడ ఉంటే విద్య అక్కడ వికసిస్తుందని ఎంఈవో పి.శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం చేర్యాల పట్టణంలో సిద్దిపేట జిల్లా యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత యోగా శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడారు. బాల్యం లో యోగ సాధన వలన పిల్లల మానసిక శారీరక వికాసానికి దోహదం చేస్తుందన్నారు. అనంతరం యోగా శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లను బహూకరించారు. కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ తోట అశోక్, ఎస్టీటీ ఉపాధ్యాయుల జిల్లా అధ్యక్షుడు శ్రీరామ్ శ్రీనివాస్, నిమ్మ శ్రీనివాస్‌రెడ్డి, తోట సతీశ్, తదితరులు ఉన్నారు.

అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుందాం..

సభ్యసమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ బాలలేశంగౌడ్

జగదేవ్‌పూర్, జూన్ 7 : పార్టీల కతీతంగా అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో కలసికట్టుగా పని చేసి మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకున్నామని ఎంపీపీ బాలేశంగౌడ్ అన్నారు. శుక్రవారం ఎంపీపీ బాలేశంగౌడ్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఆయా శాఖల అధికారులు తమ నివేదికలను చదివి వినిపించారు. ఇప్పటికే 60 క్వింటాళ్ల జీలుగ, జనుము విత్తనాలు పంపిణీ చేశామన్నారు. వర్షాల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రతి గ్రామంలోని ట్యాంకులను శుభ్రం చేసేలా అధికారులకు సూచనలు చేస్తున్నామని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ సుమలత అన్నారు. సర్పంచ్‌ల పదవీకాలం ముగిసి నెలలు గడుస్తున్నా పంచాయతీలకు నిధుల రాక పారిశుధ్య కార్మికులకు జీతాలు ఇవ్వలేకపోతున్నామని గ్రామ అభివృద్ధి పనులకు పంచాయతీ కార్యదర్శులు చేతి నుంచి డబ్బులు పెడుతు నానాబ్బందులు పడుతున్నట్లు జడ్పీటీసీ సుధాకర్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వం వెంటనే జీపీలకు నిధు లు విడుదల చేసి పల్లెల అభివృద్ధికి సహకరించాలన్నారు. సమావేశంలో పీఏసీఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, ఎంపీడీవో యాదగిరి, తహసీల్దార్ కృష్ణ మోహన్, ఎంపీవో శ్రీనివాసవర్మ, పీఆర్ఏఈ దేవ య్య, ఏవో వసంతరా వు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రజిని, అధికారులు పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి విశేష స్పందన

వైద్య శిబిరంలో రోగులకు వైద్యపరీక్షలు చేస్తున్న వైద్యులు

మద్దూరు(ధూళిమిట్ట), జూన్ 7 : ధూళిమిట్ట మండల కేంద్రంలో మిట్టపల్లికి చెందిన సురభి మల్టీ స్పెషాలిటీ దవాఖాన, సురభి మెడికల్ కాలేజ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. వైద్య శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ధూళిమిట్టతో పాటు పరిసర గ్రామాలకు చెందిన 473 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను అందజేశారు. మెరుగైన వైద్యం అవసరమైన వారిని సురభి దవాఖానకు వైద్యులు రెఫర్ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజు, జాలపల్లి మాజీ సర్పంచ్ చొప్పరి వరలక్ష్మీసాగర్, పీఆర్వో పరుశరాములు, మేనేజ్‌మెంట్ వెంకటేశ్వరరావు, మార్కెటింగ్ ఇన్‌చార్జి రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

సదస్సును విజయవంతం చేయాలి

సదస్సు వాల్ పేపర్‌ను ఉపాధిహామీ కూలీలతో కలిసి ఆవిష్కరిస్తున్న వెంకట్‌మావో

కొమురవెల్లి/చేర్యాల, జూన్ 7 : వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని కోరారు. ఉపాధిహామీ పనిచేస్తున్న కూలీలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, వారికి కనీస రూ.100 వేతనం కూడా పడటం లేదన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గొర్నె శ్రీనివాస్, చేర్యాల పట్టణ కార్యదర్శి బోయిని మల్లేశం, సూర్ణ తిరుపతి, పండుగ యాదగిరి, నారాయణ, శీల లక్ష్మయ్య, బాలరాజు, బాల మణి, కనకవ్వ తదితరులు ఉన్నారు.

ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ మంచాల అనసూయ

కొండపాక(కుకునూరుపల్లి), జూన్ 7 : అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఎంపీపీ మంచాల అనసూయ అన్నారు. శుక్రవారం కొండపాక మండల సమీకృత భవనంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సభ్యులు సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. సమీకృత భవనం ప్రహరీ విషయంలో అవతవకలు జరిగాయని ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు చింతల సాయిబాబా ఆరోపించారు. మండల వ్యాప్తంగా భూముల అన్యాక్రాంతాన్ని నిలువరించాలని, జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని సభ దృష్టికి తీసుకువచ్చారు. ఎంతమో శ్రీనివాస్‌రెడ్డి నివేదిక సమర్పిస్తూ పాఠశాలలు ప్రారంభించే నాటికి పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ విద్యార్థులకు అందజేస్తామని తెలిపారు. సమావేశంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, తహసీల్దార్ దిలీప్ నాయక్, ఆయా గ్రామాల ఎంపీటీసీలు, ఆయా శాఖల అధికారులు, స్పెషల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు చేపట్టాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ కీర్తన

కొమురవెల్లి, జూన్ 7 : ప్రభుత్వం అభివృద్ధి పనులు చేపట్టాలని ఎంపీపీ తలారి కీర్తన అన్నారు. శుక్రవారం కొమురవెల్లి మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల స్పెషల్ ఆఫీసర్లు, ఎంపీటీసీలు పలు సమస్యలను సభ దృష్టి తీసుకువచ్చారు. మండల సర్వసభ్య సమావేశానికి పలు శాఖల అధికారులు గైర్హాజరు కావడంతో సభ అనుకున్న సమయం కంటే ముందే ముగిసింది. ఎంపీడీవో కుమారస్వామి, వైస్ ఎంపీపీ కాయిత రాజేందర్ రెడ్డి, ఆయా శాఖల అధికారులు, ఎంపీటీసీలు, సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషిచేయాలి

సమావేశంలో అధికారులకు దిశానిర్దేశం చేస్తున్న ఎంపీపీ లావణ్య అంజన్‌గౌడ్

ములుగు, జూన్ 7 : అధికారులు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎంపీపీ పెద్దబాల్ లావణ్య అంజన్‌గౌడ్ అన్నారు. శుక్రవారం ములుగు మండల సాధారణ సర్వసభ్య సమావేశం ఎంపీపీ లావణ్య అధ్యక్షతన నిర్వహించగా, మండల ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు. ముందుగా వివిధ శాఖల అధికారులు తమ నివేదికను చదివి వినిపించి వివిధ సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీపీ లావణ్య అంజన్ గౌడ్ మాట్లాడుతూ అధికారులు గ్రామాల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. సమావేశంలో డీసీసీబీ డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, జడ్పీటీసీ నర్సంపల్లి జయమ్మ అర్జున్ గౌడ్, జడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు సలీం, వైస్ ఎంపీపీ వీరన్న గారి దేవేందర్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు లింగారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.

అమావాస్య రోజున పని బంద్

సిద్దిపేట టౌన్, జూన్ 7 : అమావాస్య రోజున పని బంద్ చేయాలని సిద్దిపేట భవన నిర్మాణ సంఘాల జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్, పట్టణ సుతారి సంఘం అధ్యక్షుడు తొట్ల నర్సింహులు అన్నారు. ఈ మేరకు సిద్దిపేట సుతారి పెద్ద సంఘ భవనంలో శుక్రవారం 14 రంగాల కార్మిక సంఘాల నేతలతో కలిసి ఏకగ్రీవ తీర్మానం చేశారు. నాయకులు మురళి, పరుశరాములు, శ్రీనివాస్, మల్లేశం, సంజీవులు, అత్తర్, జగదీశ్, యాదగిరి, కరుణాకర్, సత్యం, తదితరులు ఉన్నారు.

వృద్ధురాలి ఆభరణాలు అపహరణ

గజ్వేల్, జూన్ 7 : పోలీసులమని మాయమాటలు చెప్పి వృద్ధురాలి మెడలో ఉన్న బంగారు ఆభరణాలను దొంగిలించిన సంఘటన గజ్వేల్ పట్టణంలో శుక్రవారం చోటుచేసుకుంది. సీఐ సైదా తెలిపిన వివరాల ప్రకారం.. గజ్వేల్ పట్టణానికి చెందిన తోకల పద్మ కాలినడకన నడుచుకుంటూ మహతి ఆడిటోరియం ముందు నుంచి వెళ్తుండగా గుర్తు తెలియని ఇద్దరు యువకులు బైక్ వచ్చి తాము పోలీసులమని మెడలో బంగారం ఉంచుకోవద్దని చెప్పారు. దొంగలుంటారని మెడలోని బంగారం తీసి బ్యాగులో పెట్టుకోమని చెప్పగా వెంటనే మెడలోని రెండు తులాల బంగారం తీసి పేపర్‌లో మడత పెడుతుండగా గుర్తు తెలియని యువకులు మేము మడతపెట్టి ఇస్తామని తీసుకొని వృద్ధురాలికి మట్టితో ఉన్న మరో పేపర్ కవర్‌ను ఇచ్చా రు. తీరా వృద్ధురాలు ఇంటికెళ్లి చూసే సరికి అందులో మట్టి ఉండడంతో మోసపోయానని వెంటనే స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

ఉపాధ్యాయుల బదిలీ, పదోన్నతుల షెడ్యూల్ విడుదల

సిద్దిపేట అర్బన్, జూన్ 7 : తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ శుక్రవారం విడుదలయ్యింది. నేటి నుంచి ఈ ప్రక్రియ ప్రారంభం కానున్నదని విద్యాశాఖ అధికారులు వెల్లడించారు. మల్టీ జోన్-1 లో ఈ బదిలీల ప్రక్రియ నేట నుంచి ఈ నెల 22వ తేదీ వరకు కొనసాగనున్నది.

మృతుడి కుటుంబానికి స్నేహితుల చేయూత

కొండపాక(కుకునూరుపల్లి), జూన్ 7 : తోటి మిత్రుడికి అండగా నిలుస్తున్నారు. చిన్ననాటి స్నేహితులు. కొండపాక మండల కేంద్రానికి చెందిన కుమ్మరి నర్సింహులు ఇటీవల మృతిచెందగా, మృతుడి స్నేహితులు(క్లాస్‌మెట్స్) తమ వంతుగా స్నేహితుడి కూతురు పేరిట రూ.23 వేలు ఫిక్స్ డిపాజిట్ చేసి బాండ్‌ను శుక్రవారం నర్సింహులు కూతురికి అందజేశారు.

ప్రభుత్వ దవాఖానను సందర్శించిన డీఎంహెచ్‌వో

హుస్నాబాద్‌రూరల్, జూన్ 7: అక్కన్నపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానను శుక్రవారం సిద్దిపేట డీఎంహెచ్‌వో డాక్టర్ పుట్ల శ్రీనివాస్ సందర్శించారు. ఈ సందర్భంగా రోగుల వద్దకు వెళ్లి వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆరోగ్య కార్యక్రమాల పనితీరు, ఫార్మసీ స్టోర్‌కి వెళ్లి మందుల పంపిణీ రికార్డులను పరిశీలించారు. వర్షాకాలం ప్రారంభమవుతున్నందున పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత శుభ్రతపై ప్రజలను అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ శ్రీనివాస్, వైద్యాధికారులు డాక్టర్ రమ్య, డాక్టర్ వినీత, సీహెచ్‌వోలు శబ్బప్రకాశ్, జమీరుద్దీన్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో సామగ్రి దగ్ధం

హుస్నాబాద్, జూన్ 7: హుస్నాబాద్ పట్టణంలోని రెడ్డి కాలనీలో అమీన్ పాషా నివాసం ఉండే ఇంటిలో శుక్రవారం షార్ట్ సర్క్యూట్ వల్ల ఇంటిలోని సామగ్రి దగ్ధమైంది. బాధితులు, ఫైర్ సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం మధ్యాహ్నం వరకు ఇంటిలోనే ఉన్న కుటుంబ సభ్యులు పని నిమిత్తం తాళం వేసి బయటకు వెళ్లారు. కొద్దిసేపటికే షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగడంతో చుట్టుపక్కల వాళ్లు ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. వచ్చి మంటలను ఆర్పివేశారు. ఈ ఘటనలో ఇంటిలోని ఫ్రిడ్జ్, కూలర్, వాషింగ్‌మిషన్ పూర్తిగా దగ్ధమయ్యాయి. సుమారు రూ.లక్ష వరకు నష్టం వాటిల్లినట్లు బాధితుడు అమీన్ పాషా తెలిపారు.

ఉపాధి పనుల పరిశీలన

మద్దూరు(ధూళిమిట్ట), జూన్ 7 : మద్దూరు మండల కేంద్రంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధిహామీ పథకంలో భాగంగా కొనసాగుతున్న పనులను మద్దూరు ఎంపీడీవో రామ్మోహన్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కూలీలకు ఉపాధి హామీ పథకం ఓ వరంలాంటిదన్నారు. కూలీలకు రేటు గిట్టుబాటు అయ్యే విధంగా కొలతలపై అధికారులు అవగాహన కల్పించాలన్నారు. ఉమ్మడి మద్దూరు మండలంలోని అన్ని గ్రామా ల్లో ఉపాధి పనులు పెద్ద ఎత్తున సాగుతున్నట్లు తెలిపారు. ఎంపీవో ఖాజా మొహినుద్దీన్, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

బడీడు పిల్లలను బడిలో చేర్పించాలి



హుస్నాబాద్‌టౌన్ : బడిబాటలో భాగంగా పట్టణంలో 13వ వార్డులో విద్యార్థులతో మాట్లాడుతున్న ఉపాధ్యాయులు

మిరుదొడ్డి, జూన్ 7 : మిరుదొడ్డి మండలంలోని అందె గ్రామంలో శుక్రవారం ప్రాథమిక, జడ్పీ పాఠశాలల ఉపాధ్యాయులు బడీ బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో తిరుగుతూ బడీడు పిల్లలను బడిలో చేర్పించాలని ఉపాధ్యాయులు పోషకులను కోరారు. కార్యక్రమంలో ప్రాథమిక, జడ్పీ పాఠశాలల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

హుస్నాబాద్ లో..

హుస్నాబాద్‌టౌన్, జూన్ 7 : బడిబాటలో భాగంగా ఉపాధ్యాయులు ఇంటింటా తిరుగుతూ సర్కారు బడికే రావాలంటూ కోరుతున్నారు. హుస్నాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత బాలికల పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుల బృందం శుక్రవారం పలు వార్డుల్లోని విద్యార్థుల ఇండ్లకు వెళ్లి స్కూల్‌కు రావాలంటూ తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ బాలికల ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటయ్యతో పాటు ఉపాధ్యాయులు ఉన్నారు.

సర్కారు బడిలోనే నాణ్యమైన విద్య

నారాయణరావుపేట, జూన్ 7 : సర్కార్ బడిలోనే విద్యార్థులను నాణ్యమైన విద్య అందుతుందని జడ్పీహెచ్ఎస్ గుర్రాలగొంది ప్రధానోపాధ్యాయులురాలు శోభారాణి అన్నారు. మండల పరిధిలోని గుర్రాలగొంది గ్రామంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు గ్రామంలో బడిబాట నిర్వహించి బడిబాట కరపత్రాలను పంపిణీ చేశారు. ఎస్ఎంసీ చైర్మన్ బండకాడి లక్ష్మీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కేసీఆర్‌ను కలిసిన ఏఎంసీ మాజీ చైర్మన్ శ్రీనివాస్

గజ్వేల్, జూన్ 7: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ఎర్రవల్లిలోని వ్యవసాయక్షేత్రంలో గజ్వేల్ ఏ ఎంసీ మాజీ చైర్మన్ మాదాసు అన్నపూర్ణశ్రీనివాస్ దంపతులు శుక్రవారం కలిశారు. మాదాసు శ్రీనివాస్ కూతురు శ్రీహిత జన్మదినం సందర్భంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు.

హుస్నాబాద్ ఎల్లమ్మ జాతరకు పోటెత్తిన భక్తులు

ఆలయంలో అమ్మవారి సన్నిధిలో పూజలు చేస్తున్న భక్తులు

హుస్నాబాద్, జూన్ 7: హుస్నాబాద్‌లోని శ్రీ రేణుకా ఎల్లమ్మ జాతరకు శుక్రవారం భక్తులు పోటెత్తారు. ఉదయం నుంచే భక్తులు ఆలయానికి వచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి ఇష్టమైన శుక్రవారం కావడంతో హుస్నాబాద్ పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తర